పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# అన్యదేవతలకు నమస్కరించని ముగ్గురు యువకులు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

రాజైన నెబుకద్నెజరు ఒక గొప్ప
బంగారు ప్రతిమను చేయించాడు.
బహుశా తన రాజ్యము త్వరలో
అంతరించిపోతుందని దేవుడు
దానియేలు ద్వారా చేసిన హెచ్చరికను
మరిచిపోయి ఉండవచ్చు. తనకు
కలలో కనిపించిన బంగారు
ప్రతిమను చేయించడం ద్వారా
దేవుడు చెప్పిన మాట ప్రకారం
జరగదని అనుకొని ఉండవచ్చు.



రాజు సేవకులలో ఒకడు ప్రజలకు
ఇలా చాటించాడు "రాజు
చేయించిన ఈ ప్రతిమకు
నమస్కరించుడి, అలాగు చేయని
వారందరూ మండుచున్న
అగ్నిగుండములో
పడవేయబడతారు."



హెబ్రీయులైన ముగ్గురు యువకులు షద్రకు, మేషాకు, అబెద్నెగోలు తప్ప అందరూ రాజాజ్ఞ ప్రకారము ఆ విగ్రహమునకు మ్రొక్కారు. ఈ ముగ్గురు యువకులు దానియేలు స్నేహితులు. ఆ సమయంలో దానియేలు అక్కడ ఉన్నట్టుగా మనకు కనిపించుట లేదు. ఒకవేళ దానియేలు అక్కడ ఉన్నను ఖచ్చితముగా విగ్రహమునకు నమస్కరించేవాడు కాదు.



దానియేలును అతని స్నేహితులను రాజు హెచ్చించినందున బబులోను జ్ఞానులు వారిపై ద్వేషమును పెంచుకున్నారు. ఆ జ్ఞానులు రాజుతో "రాజా, రాజ్యవ్యవహారములు చూచుటకు నీవు నియమించిన హెబ్రీయులైన షద్రకు, మేషాకు, అబెద్నెగోలు నీకు లోబడుట లేదు, నీవు నిలువబెట్టించిన ప్రతిమకు నమస్కరించుటయేలేదు" అని కొండెములు చెప్పారు.





రాజు అత్యాగ్రహముతో మండిపడి వారితో "నేను నిలువబెట్టించిన ప్రతిమకు మీరు నమస్కరించని యెడల మండుచున్న వేడిమి గల అగ్నిగుండములో పడద్రోయబడుదురు. నా చేతిలో మిమ్ములను కాపాడగలిగిన దేవుడెక్కడ ఉన్నాడు?" అన్నాడు.

రాజు దేవునికి వ్యతిరేఖముగా మాట్లాడుచూ పెద్ద తప్పు చేస్తున్నాడు. ప్రతిమకు నమస్కరించడం అంటే దేవునికి వ్యతిరేఖముగా తప్పుచేయడమే అని ఆ ముగ్గురికి తెలుసు. వారు దేవునియందు నమ్మికయుంచారు గనుక రాజాజ్ఞకు భయపడలేదు.



వారు ధైర్యముతో రాజుకు ఇలా ప్రత్యుత్తరమిచ్చారు. "మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల ఈ అగ్నిగుండము నుండి రక్షించుటకు సమర్థుడు, ఒకవేళ రక్షింపకపోయినను మేము నీవు నిలువబెట్టించిన ప్రతిమకు నమస్కరింపమని రూఢిగా తెలిసికొనుము."



రాజు మరింత ఆగ్రహముతో నిండినవాడై అగ్నిని ఏడంతలు చేయమని ఆజ్ఞ ఇచ్చాడు, అయినను ఆ ముగ్గురు ప్రతిమకు నమస్కరింపలేదు.



తన సైన్యములోని బలవంతులైన వారిలో కొందరిని
రప్పించి షద్రకు, మేషాకు, అబెద్నెగోలను తాళ్ళతో
బంధించి అగ్నిలో
పడద్రోయించాడు.



ఆ మంటల వేడిమి చేత షద్రకు,
మేషాకు, అబెద్నెగోలను అగ్నిలో
పడవేసిన వారు కాల్చబడి
చనిపోయారు.



రాజు దూరము నుండి మండుచున్న వేడిమిగల ఈ అగ్నిగుండములో పడద్రోయబడిన షద్రకు, మేషాకు, అబెద్నెగోలు అగ్నిలో సంచరించడం చూశాడు.



అందుకు రాజు మిక్కిలి ఆశ్చర్యపడి "మనము ముగ్గురు మనుష్యులను బంధించి అగ్నిలో త్రోసివేసితిమి గదా?" అని తన సేవకులతో అనినప్పుడు వారు అవునని సమాధానమిచ్చారు. "ఇదిగో నేను బంధకములు లేక ఏ హానియు చెందక అగ్నిలో సంచరించుచున్న నలుగురిని చూస్తున్నాను. ఆ నాల్గవ మనుష్యుడు దేవుని కుమారుని వలె ఉన్నాడు" అని అన్నాడు.



రాజు అగ్నిగుండము వాకిలి దగ్గరకు వచ్చి
"షద్రకు, మేషాకు, అబెద్నెగో యనువారలారా,
మహోన్నతుడగు దేవుని సేవకులారా,"
బయటకు వచ్చి నావద్దకు రండని పిలువగా,
షద్రకు, మేషాకు, అబెద్నెగోలు బయటికి
వచ్చారు.



రాజు యొక్క అధిపతులు వచ్చి వారిని పరీక్షించి అగ్ని వారి శరీరములకు ఏ హానిచేయకుండుటయు, తల వెంట్రుకలు కాలిపోకుండుటయు మరియు వారి వస్త్రముల చెడిపోకుండుటయు చూచి ఆశ్చర్యపడ్డారు.



జరిగిన దానిని రాజు గ్రహించి అందరితో ఇలా అన్నాడు "షద్రకు, మేషాకు, అబెద్నెగోల దేవుడు పూజార్హుడు; ఆయన తన దూతను పంపి తన్ను ఆశ్రయించిన దాసులను రక్షించాడు."



అన్యదేవతలకు నమస్కరించని ముగ్గురు యువకులు

ఈ కథను మనము బైబిలులో

దానియేలు 3వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.